


# తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 302 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 12 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

## వరద బాధితులందరినీ

# ఆదుకుంటాం





- 17లోగా అందరికీ పరిహారం అందచేస్తాం
- ఒకకో కుటుంబానికి పదివేల పరిహారం అందిస్తాం
- పంట నష్టం కింద హెక్టార్‌కు 25వేల అందచేస్తాం
- వరద ప్రాంతాల్లో పర్యటించిన సిఎం చంద్రబాబు

**కాకినాడ,అక్షర విజేత,**

వరదల వల్ల దెబ్బతిన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని, ఈ నెల 17వ తేదీలోపు బాధితులకు పరిహారం అందిస్తామని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రతి కుటుంబానికి 10 వేలు ఆర్థిక సాయం చేస్తామని, బట్టలు కూడా ఇస్తామని ప్రకటించారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో హెక్టార్‌కు రూ.25 వేలు నష్ట పరిహారం

2

## ప్రకాశం బ్యారేజీలో

# క్లిష్టంగా బోట్ల తొలగింపు

- బోట్లను ముక్కలు చేసి తీసేలా ప్రణాళిక
- పరిస్థితిని సమీక్షించిన మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి,అక్షర విజేత,**

ప్రకాశం బ్యారేజ్ బోట్స్ తొలగింపు పక్రియ క్లిష్టంగా మారింది. క్రేన్స్ ద్వారా బోట్స్ తొలగింపు అసాధ్యమని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. నది లోపలికి వెళ్లి ప్రకాశం బ్యారేజ్‌ను ఢీకొన్న బోట్స్‌ను కట్ చెయ్యాలి అధికారులు నిర్ణయించారు. మొత్తం నాలుగు బోట్లు ఒకదానికి ఒకటి గుద్దుకుని ఇరుక్కుపోవడంతో తొలగింపు చర్యలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. విశాఖపట్నం, కాకినాడ నుంచి బోట్ కటింగ్ స్కూ్య డ్రైవర్స్‌ను బెకెం సంస్థ పిలిపించింది. మరోవైపు బోట్స్ ఢీకొన్న ప్రాంతాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. బోట్ల తొలగింపు పక్రియపై మంత్రి ఆరా తీశారు. అనంతరం మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి కౌంటర్ వెయిట్స్‌ను ఐదు రోజుల్లో మార్చగలిగామని తెలిపారు. వైసీపీ

2లో

## తిరుమలలో

# సాధారణంగా రద్దీ



**తిరుమల,సెప్టెంబర్ 11 (తెలంగాణ ఎక్స్ ప్రెస్ )**

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగానే ఉంది. శ్రీవారి ఉచిత సర్వదర్శనానికి 6 గంటల సమయం పడుతోంది. ఉచిత సర్వదర్శనం కోసం 4 కంపార్టుమెంట్లలో

2లో




2

- నాటు పడవలపై అధికారుల ఆంక్షలు
- ఎటూ వెళ్లే దారిలేక ప్రజల ఆందోళన

## ఇంతటి అధ్వాన్న పాలన

# ఎప్పుడూ చూడలేదు

- అక్రమ కేసులతో ఒక దళిత నేతను అరెస్ట్ చేశారు
- జైలులో నందిగం సురేశ్‌ను పరామర్శించిన జగన్



**గుంటూరు,,అక్షర విజేత,**

ఎపిలో ఇంత దుర్మార్గ పాలన ఎన్నడూ లేదని.. చంద్రబాబు సర్కార్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. అక్రమ కేసులో అరెస్టై గుంటూరు జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను వైఎస్ జగన్ పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. అక్రమ కేసులతో ఒక దళిత నేతను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. చంద్రబాబు నిర్లక్ష్యంతో విజయవాడ అతలాకుతలం అయ్యింది. బాబు తప్పిదాలను డైవర్ట్ చేసేందుకే అక్రమ కేసులు అన్నారు. నాలుగేళ్ల క్రితం నాటి కేసును తెరపైకి తెచ్చారు. సిట్టింగ్ సీఎంను టీడీపీ నేత దారుణంగా దూషించాడు. సీఎంగా నన్ను దూషించినా బాబులా కక్ష సాధింపునకు దిగలేదు. 41 ఏ కింద నోటీసులు ఇచ్చి కోర్టులో ప్రవేశపెట్టాం‘ అని వైఎస్ జగన్ గుర్తు చేశారు. నాడు జరిగిన ఘటనలో నందిగం సురేష్ ఉన్నాడా?. సీసీ ఫుటేజ్‌లో ఎక్కడైనా నందిగం సురేష్ కనబడ్డాడా?. చంద్రబాబు తప్పుడు సాంప్రదాయానికి నాంది పలుకుతున్నావ్. మీ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదు. ఇదే తప్పుడు సాంప్రదాయం ఒక సునామీ అవుతుంది. మీ నాయకులకు ఇదే గతి పడుతుంది.. ఇదే జైల్లో ఉంటారు. రెడ్‌బుక్ పెట్టుకోవడం ఏదో ఘనకార్యం కాదు. పాలన గాలికొదిలేసి రెడ్‌బుక్‌పైనే బాబు దృష్టి పెట్టాడు. ప్రజా సమస్యలపై దృష్టి లేదు.‘ అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. తుపాను

2




## - లంక గ్రామాల్లో జనం ఆందోళన

**భీమవరం,అక్షర విజేత,**

కొల్లేరుకు వరద ఉధృతి పెరగడంతో లంక గ్రామాల్లో ఆందోళన నెలకొంది. 8 రోజులుగా లంక గ్రామాలు వరదలోనే ఉన్నాయి. పెద ఎడ్లగాడి వంతెన వద్ద సోమవారం 3.41 మీటర్లు ఉన్న వరద.. మంగళవారానికి 3.46 మీటర్లకు చేరింది. కొల్లేరులో నీరు పెరగడంతో మండవల్లి, కైకలూరు, పెదపాడు, ఏలూరు రూరల్, ఆకివీడు, ఉంగుటూరు, దెందులూరు మండలాల్లోని సాధారణ గ్రామాల్లోకీ నీరు వచ్చింది. ఆటపాక పక్షుల కేంద్రంలోని 274 ఎకరాల చెరువు కొల్లేరులో కలిసిపోయింది. కొల్లేరు ఇలవేల్పు పెద్దింట్లమ్మ ఆలయానికి కైకలూరు, దెందులూరు నుంచి మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. ఏలూరు-కైకలూరు ప్రధాన రహదారిపై నుంచి 3.5

2లో

# వరద బాధితులందరినీ ఆదుకుంటాం



ఇస్తామన్నారు. నష్టపోయిన వారికిం ప్రభుత్వం కొత్త ఇల్లు కట్టి ఇస్తుందన్నారు. కాకినాడ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. కిర్లంపూడి మండలం రాజుపాలెం సచివాలయం దగ్గర గ్రామస్థులతో సీఎం మాట్లాడారు. ఏలేరు వరద ముంపు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏలేరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షలు చేస్తున్నారని.. వరద బాధితులను ఎంత వరకు ఆదుకోగలమో అంతవరకు ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. ఏలేరుకి 47 వేలు క్యూసెక్కుల నీళ్లు ఒక్క సారిగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ ఇబ్బందులు వచ్చాయని, ఇచ్చిన డబ్బులు ఖర్చు పెట్టలేదని సీఎం మండిపడ్డారు. ఏలేరు కాలువ ఆధునికీకరణ బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిదని ఆయన హామీ ఇచ్చారు. 65 వేలు హెక్టార్లలో పంట నష్టం జరిగిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. పనికిమాలిన వ్యక్తి రాష్ట్రంలో ప్రతి పక్షంలో ఉన్నాడని ఆయన విమర్శించారు. శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు రెండు సీట్లు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ప్రకాశం బ్యారేజ్‌ను కూల్చడానికి ప్రయత్నం చేశాడని, రెండున్నర లక్షల కుటుంబాలకు అన్యాయము చేశారంటూ ఆరోపించారు. ఇబ్బందులు ఉంటే చెప్పాలని కరెక్ట్ చేసుకుంటామని ప్రజలకు సూచించారు. త్వరలో ఒక యాప్ వస్తుంది.. మీ ఇబ్బందులు ఉంటే మాకు చెప్పండి అంటూ తెలిపారు.

## ప్రకాశం బ్యారేజీలో క్లిష్టంగా బోట్ల తొలగింపు

కుట్రను మాత్రం బద్దలు కొట్టడానికి కొంత సమయం పడుతుందన్నారు. భారీ క్రెయిన్స్ తీసుకొచ్చి బోట్స్ తొలగించే పక్రియ చేసామని. కానీ ఫలించలేదని తెలిపారు. ప్రకాశం బ్యారేజీకి భారీ డ్యామేజ్ చేయాలన్న ఉద్దేశంతోనే బోట్లకు లింక్ చేశారన్నారు.బోట్స్ కనుక సెంటర్ పిల్లర్‌ను ఢీకొని ఉంటే ప్రకాశం బ్యారేజ్‌తో పాటు కింది ప్రాంతం మొత్తం స్మశానంగా మారి ఉండేదన్నారు. విశాఖ, కాకినాడ నుంచి అండర్ వాటర్ డ్రైవర్స్ నిపుణులతో బోట్స్‌ను రెండు ముక్కలుగా చేసి వాటిని తీసే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. కట్ చేసిన బోట్స్‌ను ఎయిర్ బెలూన్ సహాయంతో పైకి తీస్తామన్నారు. మరికొద్దిసేపట్లో ఆ పక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఒక్కొక్క బోటు సుమారు 30 టన్నుల బరువు ఉండటంతో అవి తొలగించడం కష్ట సాధ్యంగా మారుతోందన్నారు. బోట్లకు ఒక దానికి ఒకటి గొలుసు వేయడంతో కౌంటర్ వెయిట్స్‌ను గుద్దుకుని నీటి లోపలికి రెండు.. నీటిపై భాగంలో రెండు బోట్స్ ఉన్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

## ఇంతటి అధ్వాన్న పాలన ఎప్పుడూ చూడలేదు

వస్తుందని ముందే చెప్పినా బాబు పట్టించుకోలేదు. తన ఇంటిని రక్షించుకునేందుకు విజయవాడను ముంచారు. బుడమేరు గేట్లు ఎత్తి విజయవాడను ముంచేశారు. చంద్రబాబు తప్పుడు పనికి 60 మందికిపైగా చనిపోయారు. 60 మందిని పొట్టను పెట్టుకున్న బాబుపై కేసు ఎందుకు పెట్టరు?. చంద్రబాబు బోట్ల రాజకీయం చేస్తున్నారు. బోట్లకు ఎవరి హయాంలో పర్మిషన్ వచ్చింది?. చంద్రబాబు గెలవగానే ఇదే బోట్లపై విజయోత్సవాలు చేశారు. బాబు, లోకేష్‌తో కలిసి బోటు ఓనర్ ఉషాద్రి ఫొటోలు దిగాడు. టీడీపీ హయాంలోనే ఈ బోట్లకు అనుమతి ఇచ్చారు. ఈ బోట్లన్నీ టీడీపీ నేతలకు చెందినవే. వాస్తవాలు వక్రీకరించి రాజకీయం చేస్తున్నారు. ప్రజలకు తోడుగా నిలవకుండా నేరాన్ని మాపై నెడుతున్నారు‘ అని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ హామీలు.. ఇప్పుడు మోసమని తేలాయి. రాష్ట్రంలో పాలన ఉందా?. సచివాలయ వ్యవస్థను నీర్వీర్యం చేశారు. ఇంటింటికి సేవలను నిలిపేశారు. ఈ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి సాయం లేదు. అమ్మఒడి పథకాన్ని గాలికొదిలేశారు. బడుల్లో తిండి తినలేక విద్యార్థులు ధర్నాలు చేస్తున్నారు. ఆసుపత్రుల్లో మందులు, నర్సుల కొరత ఉంది. మెడికల్ కాలేజీలను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రజలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి‘ అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## గోదావరి ఉధృతితో
# లంకగ్రామాల విలవిల

**కోనసీమ,అక్షర విజేత,**
వశిష్ఠ గోదావరికి వరద ప్రభావం మళ్లీ పెరిగింది. భద్రాచలం వద్ద నీటిమట్టం పెరగడంతో ధవళేశ్వరంలో రెండవ ప్రమాద హెచ్చరిక ప్రకటించారు. వరద నీరు దిగువకు రావడంతో గోదావరి ప్రమాద స్థాయిలో ప్రవహిస్తోంది. వరద మరింత పెరిగే అవకాశం ఉందని నది పరీవాహక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లంక గ్రామాల్లోకి పూర్తిగా వరద నీరు చేరకపోయినా ఇప్పటికే లంక గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. నెల రోజుల వ్యవధిలో రెండు సార్లు వరదలు లంక గ్రామాలను చుట్టుముట్టాయి. గోదావరి ఉధృతి క్రమంగా పెరుగుతుండటంతో కోనసీమ పరిధిలోని గోదావరి తీర లంక గ్రామాలు ముంపుతో అల్లాడుతున్నాయి. వరద ఉధృతి దృష్ట్యా అధికారులు నాటు పడవల రాకపోకలపై ఆంక్షలు విధించడంతో లంక గ్రామాలకు వెళ్లేవారికి, లంక గ్రామాల నుంచి ఇవతలి తీరానికి వచ్చే వారికి ఇబ్బందులు పెరిగాయి. బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు.

# పెంటకోట మెరైన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్ పి వర్మ





**అక్షరవిజేత,పాయకరావుపేట.**
మండలంలోని పెంటకోట మెరైన్ పోలీస్ స్టేషన్ ను బుధవారం కోస్టల్ సెక్యూరిటీ (మెరైన్) ఎస్ పి పివిఆర్‌ఎస్‌ఎస్‌ఆర్ వర్మ తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా స్టేషన్ రికార్డులు పరిశీలించారు. తీరప్రాంత పరిరక్షణ, వినాయక విగ్రహాలు నిమజ్జన సమయంలో బందోబస్తులు నిర్వాహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. తీర ప్రాంతంలో సంచరించే అనుమానపు వ్యక్తులపై మత్స్యకారులకు అవగాహన కల్పించుట, సముద్రంలో అక్రమ రవాణాలు అరికట్టుట వంటి విషయాలపై సిబ్బందితో చర్చించారు. అనంతరం సముద్ర తీర ప్రాంతాన్ని స్టేషన్ సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐ బి. నారీమణి, ఎస్ ఐ డి. రత్నశేఖర్, ఏఎస్ఐ కృష్ణ , స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లేరుకు పెరిగిన వరద ఉధృతి

అడుగుల ప్రవాహం ఉండటంతో రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. మండవల్లి మండలంలోని పెనుమాకలంక, నందిగామ లంక, ఇంగిలిపాక లంక, నుచ్చుమిల్లి, తక్కెళ్లపాడు, పులపర్రు, కొవ్వాడ లంక, మణుగునూరు, కైకలూరు మండలం శృంగవరప్పాడు, పందిరిపల్లిగూడెం, కొట్టాడ, నత్తగుల్లపాడు, ఏలూరు రూరల్ మండలం కోమటిలంక, గుడివాకలంక, పైడిచింతపాడు, పెదపాడు మండలం గ్రామాల్లో వరద 4 అంగుళాల వరకు పెరిగింది. లంక గ్రామాల రవాణా మార్గాలు పూర్తిగా ప్రవాహంతో నిండిపోయాయి. నిత్యావసరాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. నాటు పడవలపై వెళ్లి సరకులు తీసుకురావాల్సిన పరిస్థితి ఉంది.

## తిరుమలలో సాధారణంగా రద్దీ

భక్తులు వేచి ఉన్నారు. ఇక టైమ్ స్లాట్ దర్శనానికి 3 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉండగా.. శ్రీవారి దర్శనానికి 3 గంటల సమయం పడుతుంది. రూ. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2 గంటల సమయం పడుతుంది. మంగళవారం నాడు తిరుమల శ్రీవారిని 62,380 మంది భక్తులు దర్శించుకున్నారు. 21,405 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం 3.95 కోట్లుగా ఉంది.

# కల్వర్టు పునరుద్ధరణ

### - స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్





**అక్షర విజేత / బుట్టాయిగూడెం.**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏజెన్సీ ప్రాంతాల లోని రహదారులు మరియు కల్వర్టులు దెబ్బతి నడంతో ఏజెన్సీ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బం దులకు గురైనారు. ఈ నేపథ్యంలో బుట్టాయిగూడెం మండలం లక్ష్మడు గుడెం పంచాయితీ పరిధిలో గల పైదావారిగూడెం నుండి పట్టేన్నపాలెం వెళ్లే రహదారిలో ఉన్న కల్వర్టు పూర్తిగా ధ్వంసమై పోయింది . సమస్యను సర్పంచ్ మడకం రామలక్ష్మి దృష్టికి తీసుకు వెళ్ళగా ఆమె అధికారులకు తెలియజేశారు. ఈ సమస్య పై స్పందించిన అధికారులు తూరలను పంపగా , సర్పంచ్ తమ సిబ్బందితో కలసి తాత్కాలిక కల్వర్టును ఏర్పాటు చేయడం జరిగింది . తూరలను ఏర్పాటుచేసి మట్టి పోయించిన సర్పంచ్ మరియు అధికారులకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో డి ఈ , వీఆర్వో , రైతులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరద సహాయక కార్యక్రమాల్లో
# పాల్గొన్న ఎంఎల్ఏ కొలికపూడి



**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**
విజయవాడ రూరల్ పరిధిలోని అంబాపురం గ్రామములో వరద సహాయక చర్యలలో తిరువూరు ఎంఎల్ఏ కొలికపుడి శ్రీనివాసరావు బుధవారం పాల్గొన్నారు. అంబాపురం,పైపుల రోడ్ ప్రాంతాలలో పర్యటించి యుద్ధ ప్రాతి పదికన వాటర్ ను మళ్లించడానికి చీకటి పడిన రాత్రి 8 గంటలు అవుతున్న అక్కడే వుండి మంత్రి నారాయణ , విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని లతో కలసి వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి
# ప్రత్తిపాటి నారాయణమ్మ శివైక్యం



**అక్షర విజేత చిలకలూరిపేట**
ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, ప్రస్తుత చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ బుధవారం ఉదయం 11.30 కు మృతి చెందారు. గత కొంత కాలంగా వైద్య సేవల కోసం ఆమె హైదారాబాద్ లో ఉంటున్నారు. నేటి సాయంత్రానికి చిలకలూ రిపేటకు వారి మృతదేహాన్ని తీసుకురావడం జరుగుతుంది. రేపు ఉదయం (గురువారం) ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## కోచింగ్ సెంటర్ల నిర్వహణలో మార్గదర్శకాలు

### - చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం

**హైదరాబాద్,అక్షర విజేత**
తెలంగాణలో విద్యా వ్యవస్థపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం సమావేశమైంది. మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో తేవాల్సిన సంస్కరణలపై ఉపసంఘం చర్చించింది. కోచింగ్ సెంటర్ల నిర్వహణలో పాటించాల్సిన మార్గదర్శకాలపై కూడా చర్చ జరిగింది. కేంద్ర మార్గదర్శకాలు రాష్ట్రంలో అమలు కావట్లేదని కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు అమలు చేయాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని కోచింగ్ సెంటర్లలో కేంద్ర మార్గదర్శకాలను అమలు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది.

## తెలుగు రాష్ట్రాల్లో వరదనష్టంపై నివేదిక

### నివేదికను అమిత్‌షాకు అందించిన శివరాజ్

**న్యూఢిల్లీ,అక్షర విజేత**
తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వివరించారు. బుధవారం న్యూడిల్లీలో వరద నష్టానికి సంబంధించిన ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అందజేశారు. ఈ విషయాన్ని మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఎడ తెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో వరద నీరు పోటెత్తింది. దీంతో తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కృష్ణా జిల్లా అతలాకుతలమయ్యాయి. దీంతో ఆ యా జిల్లాలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. దాంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. నేపథ్యంలో ఆ యా రాష్ట్రాల్లోని ఆ యా జిల్లాల్లో ఇటీవల కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్వయంగా పర్యటించారు. ముంపు ప్రాంతాల్లో సైతం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులతో కేంద్ర మంతి చౌహాన్ భేటీ అయ్యారు. వరద నష్టంపై ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి నివేదిక అందజేశారు. రోవైపు తెలుగు రాష్ట్రాల్లో వరద సాయం కింద రూ. 3,300 కోట్ల తక్షణ సాయన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సాయాన్ని వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపింది. ఇంకోవైపు ఈ వరద విపత్తుపై తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ఉద్యోగ సంఘాలు సైతం స్పందించాయి. టాలీవుడ్ పరిశ్రమకు చెందిన పలువురు నటీనటులు సైతం భారీగా ఆర్థిక సాయాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# జీడి గింజల లోడ్‌తో వెళ్తున్న డీసీఎం బోల్తా

## ఏడుగురు మృతి ముగ్గురు సురక్షితం

### సంఘటన స్థలానికి చేరుకున్న దేవరపల్లి పోలీసులు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం
దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం శివారు చిలకా వారి పాకల వద్ద దారుణం జరిగింది..జీడిగింజలు లోడుతో వెళ్తున్న డిసిమ్ లారీ బోల్తా పడడంతో ప్రమాదంలో 7 గురు మృతి చెందారు.టీ నరసాపురం మండలం బొర్రంపాలెం నుండి జీడిగింజల లోడుతో నిడదవోలు మండలం తాడిమల్ల వెళుతూ వుండగా చిన్నయగూడెం శివారు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది..వ్యాన్ లో 10 మంది వుండగా జీడీ గింజల బస్తాల కింద చిక్కుకుని ఊపిరాడక ఏడుగురు మృతి.ముగ్గురు సురక్షితం.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులు సహాయంతో బస్తాల కింద చిక్కుకున్న మృతదేహాలను వెలికి తీశారు.మృత దేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలింపు.



# 6 అడుగుల గోధుమ

## త్రాసు పాము పట్టివేత - సిహెచ్ క్రాంతి

**అక్షర విజేత జీలుగుమిల్లి :**

జీలుగుమిల్లి మరియు తాటియాకులగూడెం సరిహద్దులో ఉన్న పాత సినిమాహల్ సమీపంలోని ఒక దుకాణంలో బుధవారం ప్రమాదకర గోధుమ త్రాచుపాము రావడంతో షాప్ యజమానులు భయబ్రాంతులకు గురయ్యారు.వెంటనే జంగారెడ్డిగూడెం స్నేక్ సేవియర్ సొసైటీ నిర్వాహకులు చదలవాడ క్రాంతికి సమాచారం ఇవ్వడంటే వెంటనే అక్కడికి చేరుకున్న క్రాంతి దుకాణంలో దాగోని ఉన్న గోధుమ త్రాచుపామును ఎటువంటి హానీ తలపెట్టకుండా బంధించారు.పట్టుకున్న గోధుమ త్రాచుపాము ఆరడుగుల ఉందని దాని వయస్సు సుమారుగా 15 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు.పాములు కనపడినవెంటనే ఎవరూ కంగారు పడి వాటికి హానీ చేయవద్దని మాకు సమాచారం ఇచ్చినట్లయితే పాముకి,మనుషులకు ఎలాంటి హానీ లేకుండా వాటిని పట్టుకొంటామని తెలిపిన ఆయన ప్రస్తుతం జీలుగుమిల్లి లో పట్టుకున్న గోధుమ త్రాచుపాముని సమీపంలోని అడవులలో



వదిలిపెట్టనున్నట్లు తెలిపారు.తాను ఇప్పటివరకు సుమారుగా 15 వేల వరకు పాములను వాటిని ఎటువంటి హానీ తలపెట్టకుండా పట్టుకుని అడవులలో వదిలినట్లు తెలిపారు.

# స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## ఎంపీపీ కేవీకే దుర్గారావు

### మండలంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం
దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు అధ్యక్షతన మండల పరిధిలోగల జిల్లా పరిషత్ మరియు ఎలిమెంటరీ స్కూల్స్ హెచ్ఎంల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కే వి. కె దుర్గారావు. మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు కారణంగా. వైరల్ ఫీవర్స్ ప్రబలుతున్నాయని అందువల్ల ప్రతి స్కూల్స్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని . సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూను దగ్గర ఉండి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని. మధ్యాహ్న భోజనం ని సమీక్షించాలని. అన్నారు విద్యార్థులు భోజనశాలలు అన్నియు పరిశుభ్రంగా ఉంచుకోవాలని , విద్యార్థులకు కాచి చల్లార్చిన మంచినీటిని విద్యార్థులకు ఇవ్వాలని సూచించారు. అనంతరం. మండలంలోని ప్రతి స్కూల్ కి డస్ట్ బిన్స్ మండల పరిషత్ ద్వారా పంపిణీ చేశారు.. ఈ





సమావేశంలో ఎంపీడీవో . పి ప్రభాకర్ రావు, ఎంఈఓ. ఏం.తిరుమల దాసు, ఆర్ఎస్ వి వి అప్పారావు, 45 పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు ..

# జీడి గింజల లోడ్‌తో వెళ్తున్న డీసీఎం


## లారీ బోల్తా ఏడుగురు మృతి

### పోలీసులు, స్థానికులు సహాయంతో
### ముగ్గురు సురక్షితం
### ఘటన స్థలానికి చేరుకున్న దేవరపల్లి పోలీసులు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గందేవరపల్లి మండలం చిన్నాయిగూడెం శివారు చిలకా వారి పాకల వద్ద జీడిగింజలు లోడుతో వెళ్తున్న డిసిమ్ లారీ బోల్తా పడడంతో ప్రమాదంలో 7 గురు మృతి చెందారు.టీ నరసాపురం మండలం బొర్రంపాలెం నుండి జీడిగింజల లోడుతో నిడదవోలు మండలం తాడిమళ్ళ వెళుతూ వుండగా చిన్నయగూడెం శివారు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది.. ఈ ప్రమాదంలో తాడిమల్ల గ్రామానికి చెందిన కూలీలు దేశాల బోరయ్య (45) కట్టవ నారాయుడు (40), కట్టవ కృష్ణ (40) తమ్మిరెడ్డి సత్యనారాయణ (45) తాడి కృష్ణ (41) పెనుగుర్తి చిన్న మునలయ్య (35) ఉన కర మెల్లి కి చెందిన బొక్క ప్రసాద్ (40) సంఘటన స్థలంలో జీడీ గింజల బస్తాల కింద చిక్కుకుని ఊపిరాడక ఏడుగురు మృతి. చెందారు వీరులో. లూయ ఇమ్మానీలు. గంటా మధుముగ్గురు సురక్షితం. బయటపడ్డారుసంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులు సహాయంతో బస్తాల కింద చిక్కుకున్న మృతదేహాలను వెలికి తీశారు.మృత దేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలింపు. కేసు దర్యాప్తు చేస్తున్న దేవరపల్లి పోలీసులు.





## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి

## ఆలయానికి లక్ష రూపాయలు విరాళం

### నులు వెంకట శ్రీనివాస్ దంపతులు వితరణ



**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలోని శ్రీ అలివేలుమంగ పద్మావతీ సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి వెండి ఆభరణాల నిమిత్తం శ్రీ లక్ష్మీనరసింహ ఇండస్ట్రీ నూలు వెంకట శ్రీనివాస్ లక్ష రూపాయల విరాళాన్ని తన జీవిత భాగస్వామి అలివేలు మంగతాయారు జన్మదిన సందర్భంగా ఆలయ ధర్మకర్త శ్రీకాకుళపు కాశీ విశ్వనాథం కి అందించారు.

## గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



**అక్షర విజేత, దేవరపల్లి.**

గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నగూడెంసోమవారం సాయంత్రం యర్నగూడెం గండిచెరువు బ్రిడ్జ్ వద్దగలపాలేటివాగులోప్రమాదవశాత్తూ గల్లంతైన శాంతారావు,( 32) మృతదేహాన్ని సంఘటనా స్థలానికి కిలోమీటరు దూరంలో వాగు పొదల్లో బుధవారం ఉదయం గుర్తించారు శాంతారావు గూర్చిదేవరపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుబ్రహ్మణ్యం ఆద్వర్యంలో తీవ్రగాలింపు కొనసాగిస్తూ బుధవారం గుర్తించారుసంఘటనా స్థలానికి విఆర్వో శంకర్ కృష్ణంపాలెం సర్పంచ్ నాయుడు దుర్గాప్రసాద్ తదితరులు చేరుకొన్నారు.

## మృతుల తరుపు బంధువులు

## ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ధర్నా

**అక్షర విజేత, కొవ్వూరు**

తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంచిన్నాయగూడెం జీడిగింజల వ్యాను బోల్తా పడి మృతి చెందిన ఘటనలో మృతదే హాలను కొవ్వూరు హాస్పిటల్ కి తరలించారు..ఈ నేపద్యంలో మృతుల తరపు బంధువులు స్థానిక కొవ్వూరు హాస్పిటల్ వద్ద తమకు న్యాయం చేయమని మృతదేహాలను ఉంచి ధర్నా నిర్వహించారు.విషయం తెలుసుకున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు స్థానిక కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నిడదవోలు మాజీ ఎమ్మెల్యే భూరుగుపల్లి శేషారావు తో కలసి కొవ్వూరు హాస్పిటల్ వద్దకు చేరుకున్నారు.అనంతరం మృతుల బంధువులతో చర్చించి ప్రభుత్వ తరఫున ఐదు లక్షలు ఫ్యాక్టరీ యాజమాన్యం తరఫున మూడు లక్షలు ఇప్పించేలా మాట్లాడి ధర్నా విరమింప చేశారు.ఈ నేపథ్యంలో మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ కుటుంబంలో పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబాన్ని ఆ కష్టం మనం తీర్చలేమని అయితే కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రభుత్వం తరఫున ఐదు లక్షలు ఇచ్చి కొంత వరకు ఆదుకుంటామని అన్నారు.ఈ విషయంపై చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారని తెలియజేశారు.



# ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లకు రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆర్థిక సహాయం

**అక్షర విజేత, గోకవరం.**

భారీ వర్షాల కారణంగా విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలలో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆర్ఎంపీ, పిఎంపీ డాక్టర్లకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. భారీ వర్షాలు కారణంగా విజయవాడ వరదల్లో చిక్కుకుని కష్టాలు పడుతున్న ఆర్ఎంపి, పిఎంపీ డాక్టర్ల కు సహాయార్థం రాష్ట్ర పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదేశాల మేరకు జిల్లా పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు విరాళలు సేకరణ చేపట్టారు. కమ్యూనిటీ పారామెడికల్ అండ్ ప్రైమరీ హెల్త్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరుకొండ శాఖ అధ్యక్షులు కుంచే వినోద్ అమెరికాలో ఉన్న విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావుకు ఫోన్లో విషయం తెలిపి సహాయం చేయాలనీ కోరారు. తక్షణమే స్పందించిన ఆయన వారికి సహాయం అందించాలని స్థానిక రామసేన సభ్యులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు తంటి కొండ రోడ్డులోని సిఎండి కేఎస్ పీవీ లే అవుట్ వద్ద పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషను సభ్యులకు పదివేల రూపాయల నగదును రామసేన సభ్యులు ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్ అందజేశారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు ఇనకోటి బాపన్న దొర మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, ఆయన వద్దకు సాయం కోసం ఎవరు వచ్చినా వారికి సహాయం అందించి తిరిగి పంపిస్తారని అన్నారు. ఇటీవలే



విజయవాడ వరద బాధితులకు మూడు వేల మందికి భోజనం, అరువేల వాటర్ ప్యాకెట్లు రామసేన సభ్యులందరం స్వయంగా వెళ్లి పంపిణీ చేశామని, ఇప్పుడు వరదలలో చిక్కుకొని బాధపడుతున్న ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. తమకు ఆర్థిక సహాయం అందించిన విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావుని పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ శర్మ, పలువురు ఆర్ఎంపీ పీఎంపీ డాక్టర్లు పాల్గొన్నారు..

# ఇన్స్ ఫైర్ మానక్ అవార్డు గెలుచుకున్న హర్షవర్ధన ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని






**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి శ్రీ హర్షవర్ధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఎనిమిదో తరగతి చదువుతున్న అనిశెట్టి యామిని వీరప్రవల్లిక. ఇన్స్పైర్ అవార్డులో పదివేల రూపాయలు బహుమతిగా గెల్చుకుందు ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ దేశెట్టి బాబీ మరియు టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని అని శెట్టి వీర ప్రవల్లిక కు అభినందనలు తెలియజేశారు.

# చికిత్స పొందుతూ.షిఫ్ట్ లైన్మెన్ శ్రీధర్ మృతి

**అక్షర విజేత, దేవరపల్లి**



దేవరపల్లిమండలం యర్నగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ లో షిఫ్ట్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న అల్లూరి శ్రీధర్ (48) అనారోగ్యంతో విజయవాడ ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారుశ్రీధర్ సబ్ స్టేషన్ పరిధిలో 7సంవత్సరాలు అసిస్టెంట్ లైన్మెన్ గా విధులు నిర్వహించి పదోన్నతిపై లైన్మెన్ గా కొద్దికాలం క్రితం భాద్యతలు తీసుకున్నారుద.శ్రీధర్ మృతి పట్ల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శివశంకర్, ఏఈ సురేష్, విద్యుత్ సిబ్బంది సంతాపం వ్యక్తం చేసారు.

# శేష వాహనదారుడై విహరించిన వినాయక స్వామి..!

- వైభవంగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు
- శత కలశాభిషేక మహోత్సవంలో పాల్గొన్న ఉభయ దారులు, భక్తులు
- కలశాలతో ఊరేగింపు నిర్వహించిన 1,116 కమ్మ సామాజిక వర్గ దంపతులు
- 5 వేల మందికి పైగా భక్తులతో శోభాయ మానంగా సాగిన కలశాభిషేక ఊరేగింపు, చిన్నశేష వాహన సేవ, రాత్రికి పెద్ద శేష వాహనం
- కాణిపాకం పురవీధుల్లో ఊరేగింపు.. మొక్కులు తీర్చుకున్న భక్తులు

**అక్షర విజేత, చిత్తూరు బ్యూరో**

కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గోవ రోజైన బుధవారం ఉదయం చిన్నశేష వాహనంపై సిద్ధి, బుద్ధి సమేత శ్రీ విఘ్నేశ్వరుడు పుర వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శత కలశాభిషేక మహోత్సవ ఊరేగింపులో 14 గ్రామాలకు చెందిన కమ్మ సామాజిక వర్గ దంపతులు, ఉభయ దారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాణిపాకం పురవీధులు, ఆలయ మాడ వీధుల్లో కలిశాల ఊరేగింపు చేపట్టారు. అనంతరం ఆలయ అలంకరణ మండపంలో ఏర్పాటుచేసిన ఉత్సవమూర్తుల కళ్యాణోత్సవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా శివాలయంలో సాంప్రదాయబద్ధంగా ఆలయ అర్చకులు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ , చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నాయుడు వారికి ఆలయ ఈవో గురుప్రసాద్ , ముఖ్య అర్చకులు పరివట్టం కట్టి కలశంను తలపై ధరింపజేశారు. అనంతరం 1,116 కలశాలతో ఆలయ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. మంగళవాయిద్యాలు, కోలాటాల నడుమ శోభాయమానంగా సాగిన ఈ శత కలశాభిషేక మహోత్సవ ఊరేగింపులో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ నృత్య కళాకారులతో కలిసి కోలాటం ఆడి అందరిని ఆనంద పరిచారు. ఆలయ కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్న శాసనసభ్యులు మురళీమోహన్, ఈవో గురుప్రసాద్ తలపై నుండి కలశాలను అందుకున్న ఆలయ పండితులు సిద్ధి, బుద్ధి సమేత శ్రీ విఘ్నేశ్వరుడి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా తేనే, నెయ్యి, పాలు, పెరుగు, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు పుష్పయాగం నిర్వహించారు. ఈ శత కలశాభిషేక మహోత్సవంలో సుమారు 5 వేల మందికిపైగా భక్తులు పాల్గోన్నారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించబడిన చిన్న శేష వాహనంపై ఆసీనులు గావించి కాణిపాకం పురవీధుల్లో స్వామివారిని మేలతాల మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగించారు. ఈ క్రమంలో రాత్రికి బంగారు పెద్దశేష వాహనంపై పూజా కైకరియాలు ముగిసిన అనంతరం స్వామివారిని వాహనంపై ఆశీనులు గావించి కాణిపాకం మాడవీధుల్లో, పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు ఈ సందర్భంగా భక్తులు దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక దేవస్థాన అధికారులు, మండల అధికారులు, పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. – వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో కాణిపాక దేవస్థానం వద్ద శేష వాహన సేవ చిత్రమాలిక















# ప్రత్యేక అవసరాల గల చిన్నారులకు ఫిజియోథెరపీ........

**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా కోటనందూరు మండలంలో మండల కేంద్రమైన కోటనందూరు నాన్ భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు చిన్నారులకు బుధవారం సమగ్ర శిక్ష ద్వారా అమలవుతున్న ఫిజియోథెరపీ కార్యక్రమము జరిగినది. ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సోమేశ్వరరావు చిన్నారులకు అవసరమగు పలు రకాల వ్యాయామాలు చిన్నారుల చేత చేయించారు. కేంద్రంలో నేర్పిన విద్యను ఇంటిదగ్గర చేయటం వలన అంగవైకల్యం తగ్గించి వచ్చినా అన్నారు. చిన్నారుల తల్లిదండ్రులను ఇంటి వద్ద సేయు వ్యాయామాలు పౌష్టికాహారాలపై ఆరా తీశారు. మండలంలో ఫిజియోథెరపీ కార్యక్రమంను మిగిలివారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో ఐ ఈ ఆర్ పి ఎం నాగ గోవిందు, ఆయా, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు



పాల్గొన్నారు.

# భీమవరం అంబేద్కర్ చౌక్ ఎస్సీ వర్గీకరణ గురించి నిరసన కార్యక్రమం...



**అక్షరవిజేత,భీమవరం:**
పశ్చిమగోదావరి జిల్లా భీమవరం అంబేద్కర్ చౌక్ లో జరిగిన ఎస్సీ వర్గీకరణ గురించి నిరసన కార్యక్రమం లో బాగంగా ఢిల్లీలో ఎస్సీ మాల సంఘాలు కలిసి జంతర్ మంతర్ దగ్గర ఎస్సీ వర్గీకరణనిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆ నిరసనకు మద్దతుగా భీమవరం ఎస్సీ వర్గీకరణ మరియు వివిధ మాల సంఘాల వాళ్ళు నీరసనా చేపట్టారు మాల నాయకులు అందరూ కలిసి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎస్సీ వర్గీకరణ ను పునః పరిశీలన చేయాలనీ మన జాతిని కాపాడుకోవాలని అంబేద్కర్ ఆశయాలను నిలబెట్టు కోవాలని అందరూ ఏకపదంగా నిరసన కార్యక్రమం చేపట్టాము ఈ కార్యక్రమానికి కోనా. జోసఫ్ , ఈది రవి కుమార్, పి. బాలకృష్ణ, దుండి. అశోక్ బాబు, జి. జాన్సన్ ,మీసాల జయ



రాజు,పి. నరసింహ రావు, కే. రాజారావు (మాల మహానాడు ),జి. సత్య సూదమ (డి.వి.ఎం.సి నెంబర్ ), వి. సత్య వేణి, ఎస్. శాంతి కుమారి , కెప్టెన్ వీరయ్య,రాజబాబు మాస్టారు,మాస్టారు సి హెచ్. సువర్ణ మేరీ, బి. జార్జి రాజు ,కే. మేరీ, జి.సామ్రాజ్యం, బి, ప్రమీల ,బి.కమలాకర్,పి. జకరయ్య,ఎం. జ్ఞానరాజు, ఉండి విజయ్,జీ. సందీప్, కే. రంజిత్, ఆధార్ కార్డు రాజు,టి. రాజకుమార్, ఎం కృపధానం, మాణిక్యాలరావు మరియు మాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సి వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం .. మాల యోధుల జెఏసి సభ్యులు మధు...



**అక్షరవిజేత,భీమవరం :**
ఎస్సి వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని, ఇది కేవలం ఎస్సిలను విడదీసే కుట్రలో భాగమేనని మాల యోధుల జెఏసి సభ్యులు తాళ్లూరి మధు, దళిత నాయకులు గంటా సుందర్ కుమార్ అన్నారు. భీమవరంలో త్యాగరాజ భవనం సెంటర్ లో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎస్సి, ఎస్టీ రిజర్వేషన్లకు భంగం కలిగించడమే కాక ఆర్టికల్ 341కు విరుద్ధంగా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉందని అన్నారు. ఎస్సి ఎస్టీలకు అమలు చేస్తున్న రిజర్వేషన్లలో రాజకీయ



ప్రమేయాన్ని జోడించే విధంగా తీర్పు ఉందని అయన ఆరోపించారు. గతంలో సుప్రీంకోర్టు వర్గీకరణ చెల్లదని తీర్పు ఇచ్చిందని అయన గుర్తు చేశారు. సమావేశంలో కాటం స్టాన్లీ, రమేష్ బాబు, వాసుపల్లి విజయబాబు, మద్రి కృపాధనం, తాళ్లూరి రాజ్ కుమార్, గరికిముక్కు అలిషా, జాలి సునీతా, పట్టేమ్ సుధాకర్, గెడ్డం జార్జి, చిల్లా లెనిన్ బాబు, పి అనిల్ కుమార్, పీ లోకేష్, జే మరియమ్మ, ఏలూరి రాజేష్, గొన్నమండ బాలకృష్ణ, గుమ్మపు సూర్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన : శివ శంకర్

**రామసముద్రం.సెప్టెంబర్ 11 అక్షర విజేత.**
రామసముద్రం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన మదనపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శివశంకర్, రామసముద్రం వ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్ అకస్మికతగా తనిఖీ చేశారు.ఎరువులు మందులు మరియు యూరియా ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమరాదని ధర పట్టికలను ప్రతిరోజు దుకాణంలో ఉంచాలని ఆదేశించారు. ప్రతి రైతుకు బిల్లులు అందజేయాలని ఎరువులు ప్రతి దుకాణంలోన మరియు ప్రతి రైతు సేవా కేంద్రాలలోనా అందుబాటులో ఉన్నాయని ఎవరు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుకాణా దారులు, రామసముద్రం వ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్‌కు యనమల ఫౌండేషన్ లక్ష విరాళం .........

- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తుని వైద్యులు మూడు లక్షల
- ముప్పై వేల రూపాయలు విరాళం......
- చంద్రబాబు కు అందజేసిన దివ్య.

**అక్షర విజేత కోటనందూరు.**
వరద బాధితులకు తుని నియోజకవర్గ నుంచి సేకరించిన విరాళాల చెక్కులను ఎమ్మెల్యే యనమల దివ్య సీఎం చంద్రబాబుకు అందజేశారు .
వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి యనమల ఫౌండేషన్ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించింది.ఇందుకు సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే యనమల దివ్య కు యనమల రాజేష్ అందజేసారు.ఎమ్మెల్యే యనమల దివ్య పిలుపునకు విశేష స్పందన లభిస్తోంది.ఇందులో భాగంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తుని వైద్యులు కూడ వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు.డాక్టర్ రఘునాధరావు, సుబ్బారావు,సురేష్ కుమార్,ఎంవీరమణ, మూడు లక్షల 30 వేలు రుపాయిలు చెక్కును ఎమ్మెల్యే యనమల దివ్య చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ కు అందజేసారు.ఽ







# ఘనంగా గణేష్ నిమజ్జనం

**అక్షరవిజేత, శ్రీశైలంప్రాజెక్ట్ :**
శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐదు రోజులు పూజలు అందుకున్న గణనాథునికి బుధవారం నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.వినాయక చవితి పండగ సందర్భంగా సున్నిపెంట గ్రామంలో అనేక ప్రదేశాలలో ఏర్పాటుచేసిన గణనాథుల ప్రతిమలకు ఐదు రోజులు ప్రత్యేక పూజలు చేసి మేళ తాళాలతో, భక్తి పాటలతో, నృత్యాలతో వినాయకుని ప్రతిమలను గ్రామోత్సవం నిర్వహించి చివరగా గణనాథులను డ్యాంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పిల్లలు యువత పాల్గొన్నారు.



# కోటనందూరు మండల రైతాంగం కన్నీటి కష్టాలు తుడిచేందుకు..........

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన....... శాసనసభ్యురాలు దివ్య





**అక్షర విజేత కోటనందూరు.**
రైతు సుభిక్షంగా ఉండాలన్నదే ఎమ్మెల్యే యనమల దివ్య సంకల్పం.అన్నదాత సేద్యపు నీటికి అవస్థలు పడకూడదు.శివారు భూములకు సైతం సమృద్ధిగా సాగునీరు అందించే పథకాలకు రూపకల్పన చేసిన ఎమ్మెల్యే దివ్య తాండవ నదీ పరివాహకంలో గల గ్రోయన్ల పునర్నిర్మాణ ప్రణాళికలు సిద్ధం చేసారు.ఈ ఖరీఫ్ అవసరాలకు రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యం ఇటీవలనే గ్రోయన్ల మరమ్మతులు కూడ చేయించారు.అయితే భారీ వర్షాలు రైతు కొంప ముంచాయి.తాండవ ఉధృతికి గ్రోయన్లు అతలాకుతలమైయ్యాయి.వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన కోటనందూరు మండల రైతాంగం కన్నీటి కష్టాలు తుడిచేందుకు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన యనమల దివ్య వరి పంట ఆరంభ దశలోనే దెబ్బతినడంతో తల్లడిల్లారు.అందుకు అనుగుణంగా సాగు నీటి పథకాలకు మరమ్మతులు చేయించారు.అయితే తాండవ వరదలకు గ్రోయన్లు మళ్ళీ దెబ్బతిన్నాయి.ఈనేపథ్యంలో ఎమ్మెల్యే యనమల దివ్య మండల టీడీపీ అధ్యక్షుడు గాడి రాజబాబు ఆధ్వర్యంలో కోటనందూరు మండలంలో వరద



ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.పాత కొట్టాం కొత్త కొట్టాం లో మధ్య ఉన్న ఖండి వాగును పరిశీలించారు.అనంతరం కోటనందూరు లో దెబ్బ తిన్న గ్రోయన్లు ఆమె పరిశీలించారు

# గంపన పల్లి లో వినాయకుని నిమర్జనం

**రామసముద్రం.సెప్టెంబర్ 11అక్షర విజేత.**
రామసముద్రం మండలంలో 5వ రోజు వినాయక నిమర్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి.ఉడిగోల్ల పల్లి గ్రామంలో యువత పెద్ద ఎత్తున విగ్నేశ్వరునికి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.గత ఐదు రోజులుగా స్వామి వారిని పూజించి ఈరోజు స్వామివారికి భారీగా బళ్లారి డ్రమ్స్ ఏర్పాటు చేసి గ్రామంలో స్వామివారిని ఊరేగించి యువత చిన్నలు పెద్దలు మహిళలు రంగులు చల్లుకుంటూ ఆడుతూ పాడుతూ మేళతాళాలు నడుమ నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.మూగవాడు పంచాయతీ గంపన పల్లి గ్రామంలో గణపతి మండపంలో గత ఐదు రోజులుగా పూజలు నిర్వహించి బుధవారం స్వామివారిని ఊరేగించి ఇంటింట కర్పూర హారతులు పట్టి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి డీజే పాటలకు యువత ఆడుతూ పాడుతూ బాణాసంచ పేలుస్తూ స్వామివారికి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే దిగవ బొంపల్లి ఎగవ బొంపల్లి లో గ్రామాలలో కూడా స్వామి వారి నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు.నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా



పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.సమీపంలోని చెరువులలో స్వామివారి నిమర్జనాలని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ

# మూగవృద్ధుడికి 25 వేల రూపాయలు అందజేత.....అందుకుంటున్న ఆపద్బాంధవులు ....

**అక్షర విజేత కోటనందూరు.**
వీరందరూఆపద్బాంధవులు.ఆపత్కాలంలో ఉన్న వారి చేతనైన సాయం చేయడం వారిలో ఉన్న దయాదిగుణానికి దర్పణం పడుతుంది.తొండంగి మండలంలో కోన ప్రాంతానికి చెందిన హ్యాచరీస్ ప్రతినిధులు కొందరయితే... గ్రామపెద్దలు,వర్తకులు..ఇలా తలో చేయివేసి అన్నార్తులను ఆదుకుంటుంటారు.ఇవాళ లక్ష్మణపేటకు చెందిన కాలిన లోవరాజు అనే మూగవృద్ధుడికి 25వేలు ర్థిక సాయం అందజేసారు. పేకేటి శ్రీనుఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాదాలరాజబాబుజి.ముసలయ్యపేటకుచెందిన అంబుజాలపు నాగేశ్వరరావు,యాదాల సతీష్,కొయ్యా నాగసత్యనారాయణ,కోటి, పవన్,పేరూరి శ్రీను,అంబుజాలపు నాగేశ్వరరావు,తలపిండి మంగబాబువరహాల బు,తలపిండిరాజబాబు,పేకేటి రమణ బాబు,అంబుజాలపు నాగేశ్వరరావు,మనిమిల నాగేశ్వరరావు,యాదాల శివ తదితరులు పాల్గొన్నారు




# గణపతి బొప్ప మోరియా..

## రాయదుర్గంలో సంబురంగా వినాయక నిమజ్జనం









**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని వినాయక సర్కిల్, శాంతినగర్, లక్ష్మీ బజార్, తేరు బజార్, కోట తదితర ప్రాంతాల్లోని వినాయక విగ్రహాల ఊరేగింపు భక్తజన సందోహం నడుమ ఘనంగా ప్రారంభమైంది. మంగళ వాయిద్యాల, డప్పు లు, డీజే ల నడుమ యువకులు, పిల్లలు, భక్తులు చిందులు వేస్తూ ట్రాక్టర్లలో పురవీధుల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. అనంతరం రాయదుర్గం పట్టణ సమీపంలోని నాన్ చెరువు, హెచ్.ఎల్.సి కాలువ, చెరువులు, నీటి కుంటలలో వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేశారు. వినాయక మంటపాల వద్ద లడ్డు, పూలమాలలు వేలం పాటలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదములు అన్నసంతర్పణ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టారు.

# వినాయకుడి పూజల్లో అన్న సంతర్పణ

## కార్యక్రమంలో పాల్గొన్న కాలవ, బండి

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు,రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవాసమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వినాయకుడు, పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలోని గజాననా భక్తమండలి సభ్యులు ఏర్పాటుచేసిన వినాయకుడి పూజల్లో వారి ఆహ్వానం మేరకు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించి మమ్ములను ఆశీర్వదించు విగ్నేశ్వరుడా అంటూ వేడుకున్నారు. స్వామివారిని ఐదవ రోజు నిమజ్జనం సందర్భంగా భక్తమండలి సభ్యులు భక్తులకు ఏర్పాటుచేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని భక్తులందరికీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా గజానన భక్తమండలి సభ్యులు ఎమ్మెల్యే కాలవ, వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి లను సన్మానించారు. అనంతరం డి. హీరేహాళ్ మండలం మురడి గ్రామంలో జరిగిన గ్రామ దేవత మారెమ్మ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ఎంపీటీసీ గంగాధర ఆహ్వానం మేరకు బండి వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉప కార్యదర్శి నారాయణస్వామి, ఇతర మిత్రులతో కలిసి అమ్మవారి పూజలకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ నేపథ్యంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి క్రిష్టప్ప ఆ గ్రామానికి చెందిన ఆయా సామాజిక వర్గాల ప్రజలతో కాసేపు ముచ్చటించి ఎంపీటీసీ ఇచ్చిన ఆతిథ్యంను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, మిత్రులు విశ్రాంతి





ఉద్యోగి గొల్ల గోపాల్, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు, గజాల భక్తి మండల సభ్యులు, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అన్నీ తానై అండగా నిలుస్తోన్న వసంత

**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం,వరద బాధితులకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నీ తానై అండగా నిలుస్తున్నారు. గత 12 రోజులుగా తీవ్రంగా శ్రమిస్తున్నారు. జాతీయ విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కోవడంలో కృతకృత్యులయ్యారు.వరద బాధిత సహాయక చర్యల్లో భాగంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు వివిధ ప్రాంతాల్లో బుధవారం పర్యటించారు.వరద బాధితుల సహాయార్ధం బ్రిక్స్ అసోసియేషన్ నుంచి రూ.5లక్షల విరాళం, ఎన్.ఆర్.ఐల రూ.1.40 లక్షల విరాళం స్వీకరించారు. ఈ సొమ్ముతో వరద బాధితులను ఆదుకోనున్నట్లు వెల్లడించారు. దాతలు మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఇబ్రహీంపట్నం గాజులపేటలో వెయ్యి మంది వరద బాధిత కుటుంబాలకు ఎన్.ఆర్.ఐల సహకారంతో నిత్యావసర వస్తువులను భారీగా అందజేశారు.ఇబ్రహీంపట్నంలో జాకీర్ హుస్సేన్ కళాశాల, ప్రసాదు నగర్లలో పర్యటించి, అక్కడి ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకున్నారు. నష్టం అంచనాలు సిద్ధమైన తర్వాత ప్రభుత్వం నుంచి సాయం అందుతుందని బాధిత ప్రజలకు భరోసా ఇచ్చారు.వరద బాధితులకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి, తెచ్చిన దుస్తులను, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.ఇబ్రహీంపట్నం మండలంలోని వరద ప్రభావిత ఈలప్రోలు, జూపూడి గ్రామాల్లో కోనసీమ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సౌజన్యంతో పశుపోషకులకు దాణా, పశుగ్రాసం పంపిణీ చేశారు.ఇబ్రహీంపట్నం మండలంలోని కొటికలపూడి గ్రామంలో ప్రేమధార రైతుల సొసైటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర వస్తువులను అందజేశారు.మైలవరం నియోజకవర్గంలో వరదల కారణంగా దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తులు, చెరువుల గండ్లు పూడ్చివేత తదితర పనులను వేగవంతం చేశారు. ఈ పనులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ అధికారులకు, పార్టీ శ్రేణులకు తగు సలహాలు, సూచనలు ఇస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు.



# దేవరపల్లిలో ఈనెల13న మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు

## ఎంఈఓ. ఎం తిరుమల దాసు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి పశ్చిమ గోదావరి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 17, బాల ,బాలికల దేవరపల్లి మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు. ఎంఈఓ ఎం తిరుమల దాసు తెలిపారు. చెస్,యోగా,షటిల్ బ్యాడ్మింటన్, ఖోఖో,కబడ్డీ, వాలీబాల్ ,అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తారని ఈ పోటీల్లో .ఎంపికైన వారు గోపాలపురం నియోజకవర్గ స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొంటారు అని తెలిపారు. నీ పోటీలకు హాజరయ్యే బాలికలు..1-1-2011 తర్వాత జన్మించిన వారు అండర్ 14 పోటీలకు అర్హులన్నారు. విభాగంలో,1-1-2008 తర్వాత జన్మించిన వారు అండర్ 17 విభాగంలో పాల్గొనటుకు,6వ తరగతి నుంచి 10 వ తరగతి చదివే విద్యార్థులుఅర్హులు.మరిన్ని వివరములకు 9866665207 ఫోన్ ను సంప్రదించగలరనీ మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

# వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**అక్షర విజేత,విస్సన్నపేట**

విస్సన్నపేట మండల పరిధిలోని పుట్రేల, కలగర కొండపర్వ గ్రామాలలో వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం పుట్రేల బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లక్ష్మీ కళ్యాణి ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, పుట్రేల గ్రామ సర్పంచ్ స్వాతి, మండల టిడిపి కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, గాదె వెంకటేశ్వరరావు కృష్ణారెడ్డి ,వార్డ్ మెంబర్ సర్వేశ్వరరావు యూత్ నాయకులు బెజవాడ నాని తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధి ధ్యేయంగా మల్లవరం లంక గ్రామం సందర్శించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్...

## నర్సాపురం అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్...

## గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్...

**అక్షరవిజేత,భీమవరం:**

పశ్చిమగోదావరి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ లోనూ పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి గ్రామీణ అభివృద్ధి లో భాగంగా మల్ల వరంలంక గ్రామం ను నరసా పురం ఎమ్మెల్యే ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సం దర్శించడం జరిగింది.

అనంతరం గ్రామ నాయ కులతో కలిసి గ్రామపం చాయతీ మంచినీటి చెరువును మరియు పంపు హౌస్ ను తనిఖీ చేయడం జరిగింది ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ జిల్లాలో నెల రోజులుగా వర్ష బావ పరిస్థితులు పట్ల ప్రజలకు ఎటువంటి అంటువ్యాధులు సోకకుండా మెరుగైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి చెరువులో పేరుకుపోయిన నాచును మరియు గడ్డిని గట్టుపై ఉన్న చెట్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించి బ్లీచింగ్ మరియు క్లోరినేషన్ చేయించాలి గ్రామ జనసేన టిడిపి నాయకులకు సూచించారు జిల్లాలోని అన్ని తాగునీటి వనరులను క్లోరినేషన్ చేసి చేయడంతో పాటు సూపర్ క్లోరినేషన్ కాన్సెప్ట్ను అందు బాటులోకి తీసుకురావాలని అన్నారు అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న నీటిని తొలగించి ఎక్కడ చెత్త పేరుపోకుండా చెత్త కుప్పలను వెంటనే తొలగించాలి డ్రెయిన్లు యుద్ధ ప్రాతిపదికన వెంటనే శుభ్రం చేయాలి నీటి వనరులు కలుషితం కాకుండా అన్ని నీళ్ల ట్యాంకులను 100% క్లోరినేషన్ చేయాలన్నారు పైప్ లైన్ లీకేజ్ లను వెంటనే అరికట్టాలి ఈ కార్యక్రమంలోవలవల నాని, బందెల రవీంద్ర, కుసుమ కిరణ్, సంధి నర్సింహారావు, మాణిక్యాలారవు, తంగేళ్ల నాగేశ్వరరావు,చిట్టీనీడి వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, గంటా కృష్ణ కుటమి టి డి పి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు







# ఇన్సూరెన్స్ క్లెయిమ్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి : జిల్లా కలెక్టర్

**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**

భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన, దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లు, దుకాణాలతో పాటు చిన్న, మధ్యతరహా వ్యాపార సముదాయాలు వంటి ఆస్తులకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించేందుకు గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,దీన్ని వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్.టి.అర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన బుధవారం అన్నారు. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ సృజన బుధవారం సందర్శించారు. క్లెయిమ్‌ల స్వీకరణ, సెటిల్‌మెంట్‌కు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా, బీమా కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఇప్పటికే అయిదు వేల వరకు క్లెయిమ్‌లు రాగా నాలుగు వేల వరకు క్లెయిమ్‌లను అక్కడికక్కడే సెటిల్‌మెంట్‌కు చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. డాక్యుమెంటేషన్ తదితర విషయాల్లో ఎలాంటి



ఇబ్బందులు లేకుండా ఈ కేంద్రంలో సేవలందించడం జరుగుతోందని కలెక్టర్ సృజన వివరించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులు పొల్గొన్నారు.

# వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- ఎన్నికల హామీ ప్రకారం 10000 గౌరవ వేతనం ఇవ్వాలి
- రాజీనామా చేసిన ప్రతి ఒక్కవాలంటీర్ను కొనసాగించాలి
- గౌరవ వేతనం బకాయిలు చెల్లించాలి
- అఖిల భారత యువజన సమాఖ్య
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రేష్ మాట్లాడుతూ



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి** రాష్ట్రవ్యాప్తంగా గ్రామ అవార్డు సచివాలయాల వాలంటీర్ల సమస్యలను పరిష్కరించాలి సమస్యలపై ఈనెల 20. 21. 22. లో జరిగే వర్క్ షాపుల్లో సమస్యలపై చర్చించి వాలంటీర్ల సమస్యల కోసం ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు దేశ భవిష్యత్తు కీర్తి తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనది యువతలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను దేశభక్తి ప్రజాస్వామ్య ఆలోచనలను నైతిక విలువలను మానవత్వాన్ని మేల్కొల్పడానికి అఖిల భారత యువజన సమితి ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తాం రాష్ట్రంలో ఎక్కడ చూసినా కల్తీ ఆహార పదార్థాలను నిరోధించాలని ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తూ అనేక రకాల టెస్టులు పేరుతో లక్షణాల వసూలు చేస్తూ ప్రజలను జలగల్లా పట్టిపీడిస్తున్న కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రి ల్యాబ్ యాజమాన్య చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో నూతన పరిశ్రమల స్థాపన కోసం నూతన ప్రభుత్వం కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీ తెలియజేశారు ఇతర రాష్ట్రాల్లో వెళ్లి ఉద్యోగ ఉపాధి పొందుతున్న యువతను మన రాష్ట్రంలోనే ఉద్యోగ ఉపాధి పొందే లాగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ శాఖలో ఉన్నటువంటి పూర్తి ఖాళీలను భర్తీ చేయాలని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలిపారు ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 20. 20. 22వ. తేదీలలో విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుండి యువతీ యువకులు యువజన సమైక్య కార్యకర్తలు పాల్గొంటారు , రాయదుర్గం తాలూకాలో ఉన్నటువంటి యువతీ యువకులు నిరుద్యోగులు ప్రతి ఒక్కరు ఈ వర్క్ షాప్ కు హాజరై జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యువజన సమాఖ్య గా కోరారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్. రాయదుర్గం తాలూకా కార్యవర్గ సభ్యుడు యోగేంద్ర కణేకల్ మండల నాయకులు అశోక్ చిక్కన వినయ్ దుర్గ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి సభ్యత్వ నమోదు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు కేంద్ర పార్టీ ఆదేశాలు రాష్ట్ర పార్టీ సూచనలు మేరకు రాష్ట్రమంతా అన్ని అసెంబ్లీ నియోజకవర్గంలో రాయదుర్గం,కళ్యాణదుర్గం సభ్యత నమోదు అభియాన్ ఇన్చార్జ్ చిరంజీవి రెడ్డి ఈ కార్యక్రమానికి రావడం అన్ని విషయాలను వెల్లడించారు ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ బిజెపి పార్టీ గతంలో 18 కోట్ల సభ్యత్వం ఉన్న ఏకైక పార్టీ బిజెపి పార్టీ ఇప్పుడు 22 కోట్ల సభ్యత్వాన్ని నమోదు చేయాలని చిరంజీవి రెడ్డి పిలుపు నిచ్చారు. అందరూ తమ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బూతు శక్తి కేంద్రాల అధ్యక్షులు మరియు ఒక్కొక్క కార్యకర్త 200 మంది ని సభ్యత్వం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు ఇంచార్జ్ చిరంజీవి రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింకా వసుంధర, జిల్లా కార్యదర్శి నాని,తిమ్మరెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ హీరో జి. రావు పట్టణ ఉపాధ్యక్షుడు ఆత్మనందా,ప్రధాన కార్యదర్శి ప్రకాష్ , శివ మహిళా మోర్చా సభ్యలు శకుంతల,మీనాక్షి, హరిత,బొమ్మణ హల్ మండల అధ్యక్షుడు అంజి, హీరేహాళ్ మండల అధ్యక్షుడు గౌడ,మరియు నాయకులు సీనియర్ కార్యకర్తలు ఆంజనేయులు,నాగరాజుపాల్గొన్నారు.





# టీచర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**అప్పర విజేత రాయదుర్గం ప్రతినిధి**

అనంతపురం జిల్లాలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ మురళీ కృష్ణ తెలిపారు. ఈ నెల 17న కురుగుంట పాఠశాలలో డెమో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలికల పాఠశాలలో మహిళలు, బాలుర పాఠశాలలలో పురుషులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

## వ్యవసాయ శాఖ పనితీరు పై కలెక్టర్ సమీక్ష

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

అనంతపురంలోని జిల్లా కలెక్టరేట్ లో బుధవారం వ్యవసాయ శాఖ అనుబంధ శాఖలు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. 2024- 25 సంవత్సరానికి సంబంధించిన పంట నమోదు కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.



# మూడవ దఫా అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం మండలంలోని స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవదఫా ఆన్లైన్ డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా" ఆర్. రఘురామమూర్తి తెలియజేశారు . ఈ ప్రక్రియలో ఈనెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి, 11 నుండి 18 వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవడానికి 19వ తేదీ వెబ్ ఆప్షన్స్ మార్చుకోవడానికి వీలుంటుందని 22వ తేదీన సీటు కేటాయింపు జరుగుతుందని వెబ్ ఆప్షన్ పెట్టుకున్న విద్యార్థినీ విద్యార్థులు 22 నుండి 25వ తేదీ లోపల కళాశాలలో రిపోర్టు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇదే అడ్మిషన్లకు చివరి ఆకాశమని ఇంతవరకు రిజిస్ట్రేషన్ చేసుకోని ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## వరదల సమయంలో బాగా పనిచేశారంటూ..

# ఏలూరు జిల్లా కలెక్టర్, ఎస్పీ లను ప్రశంసించిన ముఖ్యమంత్రి

**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**

వరదల సమయంలో నష్టం వాటిల్లకుండా సమిష్టిగా బాగా పని చెస్సరంటూ ఏలూరు జిల్లా కలెక్టరు వెట్రిసెల్వి,ఎస్పీ ప్రతాప్ కిషోర్ లను బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా చేసిన కార్యక్రమంలో యువ అధికార్లను అభినందించారు.అంతేకాకుండా ఏలూరు జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా జిల్లా లోని ప్రతి ఒక్క అధికారి సిబ్బంది ఈ వరదల్లో విశేష కృషి చేశారని అన్నారు. కొల్లేరులో ఔట్ ఫాల్ డ్రయిన్ అయిన ఉప్పుటేరు బ్రిడ్జి వద్ద నీరు వెళ్ళటానికి అవకాసం లేదని తెలిసిన మరుక్షణమే జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ యుద్ధప్రాతిపదికన ఆపరేషన్ ఉప్పుటేరు ప్రారంభించారు. వరదల్లో ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం కలగకుండా శ్రమించారు. నూజివీడు పెద్ద చెరువు గండి పడినప్పుడు ఎస్పీ చూపిన చొరవ నిజంగా అభినందనీయం. ఒకవేళ అదే కనుక జరగకపోయి ఉంటే, బయటకు పోయే దారి లేక వరద నీరు కొల్లేటి లంక గ్రామాలను మరింతగా ముంచేది. మరోవైపు సహాయక శిబిరాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడటంలో సఫలం అయ్యారు. ఆఖరికి మంగళవారం రాత్రి వరకు ముఖ్యమంత్రి వేరే జిల్లాకు వెళ్తున్నారని షెడ్యూల్ వచ్చింది. కానీ బుధవారం తెల్లవారుజామున ముఖ్యమంత్రి పర్యటన ఆకస్మికంగా ఏలూరుకు మారింది, వెంటనే జిల్లా యంత్రాంగం మొత్తం అలెర్ట్ అయ్యి ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.